registrarangrau@gmail.com
Mobile No: 80089 43336

# ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

## పరిపాలనా కార్యాలయం, లాం, గుంటూరు – 522 034

డా॥ టి. గిరిధర కృష్ణ

రిజిస్ట్రార్

తేది: 09. 04. 2021

**వ్యవసాయ, పశువైద్య మరియు ఉద్యాన డిప్లొమా కోర్సుల లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొఱకు స్పాట్ కౌన్సిలింగ్**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి, డా. వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహింపబడుతున్న మరియు ఆయా విశ్వవిద్యాలయాలచే గుర్తింపు పొందిన అనుబంధ ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ లలో రెండు / మూడు సంవత్సరముల వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానము, వ్యవసాయ ఇంజనీరింగ్, ఉద్యాన, పశుపోషణ, మత్స్యశాస్త్ర, డెయిరీ ప్రాసెసింగ్ డిప్లొమా కోర్సులకు 2020 –21 విద్యా సంవత్సరమునకు స్పాట్ కౌన్సిలింగ్ కు **RGUKTCET – 2020** వ్రాసిన అభ్యర్ధులనుండి, వారు సాధించిన మార్కుల ఆధారంగా, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మరియు ఇదివరకు దరఖాస్తు చేసుకొనని ఆసక్తి గల అభ్యర్ధులను కౌన్సిలింగ్ కు దిగువ పేర్కొన్న విధంగా పిలవడం జరుగుచున్నది.

| | | |
|---|---|---|
| 16.04.2021 శుక్రవారము | 9.00 AM | RGUKTCET – 2020 వ్రాసి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కొరకు స్పాట్ కౌన్సిలింగ్* (RGUKT సెట్–2020 మార్కులు 81 నుండి 37 వరకు) |
| | 2.30 PM | RGUKTCET – 2020 వ్రాసి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కొరకు స్పాట్ కౌన్సిలింగ్* (RGUKT సెట్–2020 మార్కులు 36 నుండి 9 వరకు) |
| 17.04.2021 శనివారము | 9.00 AM నుండి | RGUKTCET – 2020 వ్రాసి **ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనని ఆసక్తి కలిగిన అభ్యర్ధుల కొరకు స్పాట్ కౌన్సిలింగ్: దీనికి హాజరు కాబోయే అభ్యర్ధులు వెబ్ సైట్ లో పొందు పరచిన దరఖాస్తు ఫారం పూరించి నిర్ణీత దరఖాస్తు ఫీజు Rs. 600/– (Rs. 300/– for SC, ST) DD రూపంలో తీసుకుని స్పాట్ కౌన్సిలింగ్ నకు హాజరు కావలెను.** |

కావలసిన సంఖ్య కంటే అధికముగా అభ్యర్థులను పిలవడం వలన, పిలిచిన వారందరికీ పాలిటెక్నిక్ సీటు వస్తుందని హామీ ఇవ్వలేము. అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య మరియు ఫీజు వివరాలు యూనివర్శిటీ వెబ్ సైట్ www. angrau.ac.in లో తేది. 13.04.2021 నుండి చూడగలరు.

**కౌన్సిలింగ్ జరుగు స్థలము: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం, ఆడిటోరియం, లాం, గుంటూరు. కౌన్సిలింగ్ లో సీట్ల కేటాయింపు పొందిన అభ్యర్థులు కౌన్సిలింగ్ సెంటర్ లోని సంబంధిత పాలిటెక్నిక్ కౌంటర్లలో నిర్ణీత ఫీజును వెంటనే చెల్లించవలెను.**

for రిజిస్ట్రార్